జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం - ప్రజాల కోసం
నిజామాబాద్
మంగళవారం 22 సెప్టెంబర్ 2024 www.prajajyothinews.com పేజీలు :03

# నగరంలో భారీ వర్షం

## సుమారు గంట వర్షం కొట్టడంతో నగరం అంతా జలమయం



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి నిజామాబాద్ నగరంలో సోమవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. ఒక్కసారిగా వాతావరణం మారి ఉరుములతో కూడిన వరం కురిసింది. నిజామాబాద్ నగరంలోని పలు లోతట్టు ప్రాంతాల్లోకి వర్షపు నీరు చేరడంతో ప్రధాన కాలనీలు ప్రధాన రోడ్లు జలమయమయ్యాయి. మరో రెండు రోజుల పాటు తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావారణ శాఖ అధికారులు తెలుపుతున్నారు. కొన్నిరోజులుగా ఎండ ఎక్కువగా కొట్టడంతో వేడి ఉంటున్న ఈ నేపద్యంలో వాతావరణంతో ఇబ్బందులు పడ్డ ప్రజలకు వర్షం కొరియడంతో ఊరట లభించింది.

## వేరే పార్టీల్లో నుంచి వచ్చిన వారికి..

# రెండో ప్రాధాన్యత


### నుడా చైర్మన్ బాధ్యతలు స్వీకరించిన కేశ వేణు

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి : వేరే పార్టీల్లో నుంచి వచ్చిన వారికి పదవుల కేటాయింపులో రెండో ప్రాధాన్యత ఉంటుందని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. నుడా చైర్మన్ గా కేశ వేణు బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో మహేశ్ కుమార్ గౌడ్ తోపాటు ఇన్ చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగించారు. మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. అన్ని వర్గాల కృషి తోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకూ గుర్తింపు ఉంటుందన్నారు. అభివృద్ధిలో భాగస్వామ్యు లు కావాలని, కష్టపడే వారికి స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం ఉంటుందని స్పష్టంచేశారు. కేసీఆర్ తెలంగాణను భ్రష్టుపట్టించారని, ఉద్యోగాలు ఇవ్వలేని బీజేపీ, బీఆర్ ఎస్ నేతలు రోడ్డెక్కుతారా? అని ప్రశ్నించా రు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్, కార్పొ రేషన్ల చైర్మన్ లు ఈర వత్రి అనిల్, మానాల మోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, భూపతిరెడ్డి, నుడా చైర్మన్ కేశ వేణు, కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్, మాజీ మంత్రి మండవ వెంకటేశ్వం "రావు, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.











నుడా చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన కేశవేణు



నిజామాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్గా కేశ వేణు బాధ్యతలు స్వీకరించారు. నుడా కార్యాలయం( పాత మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం) వద్ద కేశవేణుకు ఆయన అనుచరులు ఘనస్వాగతం పలికారు. పటాకులు పేల్చి, కురుమ సాంప్రదాయ డోలు చప్పుళ్ల మధ్య స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం ముహూర్తం సమయానికి కేశ వేణు బాధ్యతలు స్వీకరించగా, ఆయనకు పండితులు ఆశీర్వచనాలు అందజేశారు. ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యేలు సుదర్శన్రెడ్డి, భూపతిరెడ్డి, మధుయాష్కీ గౌడ్ తదితరులు నుడా కార్యాల యంలో కేశ వేణును అభినందించి సన్మానించారు.

## 11 మంది పేకాట రాయుళ్ల అరెస్ట్ భారీగా నగదు స్వాధీనం...



**ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైం:** నిజామాబాద్ నగరంలోని నాలుగో టౌన్ పరిధిలో గల మహాలక్ష్మి నగర్ కాలనీ లో పేకాట ఆడుతున్న11 మందిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు దాడి చేసి పేకాట రాయుళ్లను పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. వీరి వద్ద రూ.72,470 నగదు స్వాధీనం చేసుకుని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రేంజల్ లో పశువులకు ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు.



**బోధన్ ప్రతినిధి అక్టోబర్ 21(ప్రజాజ్యోతి)** సోమవారం రోజున రెంజల్ లో పశువులకు ఉచిత గాలి కుంటు నివారణ టీకాలు వేయడం జరిగిందని పశు వైద్యాధికారి డాక్టర్ విఠల్ పేర్కొన్నారు. జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా ఈ ఇయ్యడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ వెటర్నరీ డాక్టర్ గంగరాజు, యశ్వంత్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల పట్టివేత



**ప్రజాజ్యోతి ఆర్మూర్ ప్రతినిధి:** ఆర్మూర్ మున్సిపాలిటీలో సోమవారం వీధి కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా పలు కాలనీల్లో మున్సిపల్ సిబ్బంది వీధికుక్కలను పట్టించారు. ఛైర్పర్సన్ లావణ్య మాట్లాడుతూ.. పట్టణంలో వీధి కుక్కల బెడద లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. శునకాలను నిజామాబాద్లోని ఏబీసీ సెంటర్కు తరలించి, కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయిస్తారన్నారు. అనంతరం వాటిని పట్టుకున్న చోటే విడిచిపెడతారని తెలిపారు.

## ఉపాధ్యాయురాలి పై చర్యలు తీసుకోవాలి



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి :** మాక్లూర్ కేజీబీవీలో విద్యార్థినిని భయభ్రాంతులకు గురిచేసిన టీచర్ గౌతమిరెడ్డి, ఎస్వోపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్యూ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్లోని ప్రజావాణిలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుకు సంఘం ప్రధాన కార్యదర్శి గణేశ్ వినతిపత్రం అందజేశారు. గొలుసు పోయిందనే నెపంతో విద్యార్థినిని మంత్రగాళ్ల వద్దకు తీసుకెళ్లిన టీచర్, సహకరించిన ఎస్వోపై కఠినచర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# నుడా చైర్మన్ ను సత్కరించిన.. నాగారం గౌడ సంఘం అధ్యక్షులు ముక్కెర శ్రీనివాస్ గౌడ్...



**ప్రజా జ్యోతి నిజామాబాద్ సిటీ :** నిజామాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మెన్ గా కేశ వేణు సోమవారం రోజున బాధ్యతలు స్వీకరించారు. ఈ



సందర్భంగా నిజామాబాద్ నగరానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత నాగారం గౌడ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ నుడా చైర్మన్ కేశ వేణు ను శాలువా పూల మాలల తో ఘనంగా సన్మానించారు.

## సాటాపూర్ లో ఘనంగా ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన.



**బోధన్ ప్రతినిధి అక్టోబర్ 21(ప్రజాజ్యోతి)** రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో నూతనంగా ఎల్లమ్మ తల్లి విగ్రహన్ని గౌడ కులస్తుల ఆధ్వర్యంలో ప్రతిష్టించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ పెద్దలు అబ్బగోని గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ మా గ్రామంలో ఎల్లమ్మ తల్లి విగ్రహాన్ని నూతనంగా ప్రతిస్థాపించమని అలాగే ఈ పండగ మూడు రోజులపాటు జరుగుతుందని ఈ మహోన్నతమైన కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు శంకర్ గౌడ్,అబ్బాగొని గంగాధర్ గౌడ్, లక్ష్మి నారాయణ గౌడ్, గంగా గౌడ్, బాలగౌడ్, ప్రవీణ్ గౌడ్, ప్రశాంత్ గౌడ్, సుధాకర్ గౌడ్, భారత్ గౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## టీచర్ ఎమ్మెల్సీ ఓటు నమోదు ప్రారంభం.



**బోధన్ ప్రతినిధి అక్టోబర్ 21(ప్రజాజ్యోతి):** కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమం నేడు రెంజల్ మండల లోని జేడీపీహెచ్ నీలా లో పిఆర్టీయు జిల్లా మాజీ అధ్యక్షులు ఈ. శంకర్ గారు ప్రారంభించారు. రెంజల్ లో ఇన్చార్జి యం ఈ వో ఆంజనేయులు గారు ప్రారంభించారు. ఈ కార్యక్రమం రెంజల్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సోమలింగం గౌడ్ కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో మండలం లోని నీలా, రెంజల్ ,తాడ్ బిలోలి, మోడల్ స్కూల్, మైనారిటీ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులకు ఓటర్ నమోదు పత్రాల ను అందజేయటం జరిగిందిఈ కార్యక్రమం లోరాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నరసింహ రెడ్డి, సాయిబాబా, నందేవ్, శ్రీరామ్ , అయ్యూబ్ మండల అసోసియేట్ అధ్యక్షులు రఫిక్ ఉల్ అజీమ్ తాహేర్ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, మహిళా ఉపాధ్యక్షురాలు అపర్ణ, కార్యదర్శి రాజశ్రీ, జలంధర్ గౌడ్, రేఖ మేడం,నవీన్, ఫిరోజ్, శ్యామల ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీపీఐ (ఎం)నగర నూతన కమిటీ ఎన్నిక....

### సీపీఐ(ఎం) నగర కార్యదర్శిగా బెజ్జం సుజాత...




**ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ:**
నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన సీపీఐ(ఎం) నగర ఏడవ మహాసభ అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీ ఏడుగురు కమిటీ సభ్యులతో ఏర్పాటు చేయగా సీపీఐ (ఎం) నగర నూతన కమిటీ కార్యదర్శిగా బ్గెం సుజాత ను ఎన్నుకున్నారు. సీపీఐ(ఎం) నగర పార్టీ కార్యవర్గ సభ్యులుగా నల్వాల నరసయ్య, కటారి రాములు, కమిటీ సభ్యులుగా, ఏ. అనిత, బి.అనసూయ, నవీన్, డి. దీపిక లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) నగర కార్యదర్శి సుజాత మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలో ఇచ్చిన అవి అమలు చేసేంతవరకు ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. అలాగే ప్రజలు ఎదుర్కొంటున్న విద్య,వైద్యం, ఉద్యోగం, నిత్యావసర ధరలు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించే వరకు ఆందోళనల కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



## రెంజల్ మండలంలో మత్స్య కారులకు చేప పిల్లల పంపిణీ.



**బోధన్ ప్రతినిధి అక్టోబర్ 21(ప్రజాజ్యోతి ):** సోమవారం రోజున రెంజల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండలధ్యక్షుడు మోబిన్ ఖాన్ ఆధ్వర్యంలోమత్స్య కారులకు చేప పిల్లాలను మండలంలోని అన్ని గ్రామాలకు పంపిణి చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఇప్పుడున్న ప్రభుత్వం అన్ని కులాలకు అండగా నిలుస్తుందన్నారు. అలాగే ఈ సందర్బంగా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కి రెంజల్ మండల ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో సూపరడెంట్ ఎంపీడీఓ శ్రీనివాస్,ఎంఆర్వో శ్రవణ్ కుమార్, సంబంధిత అధికారులు మండల నాయకులు, అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శి లు మరియు గంగపుత్ర సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## సిగ్మా హాస్పిటల్ ని సందర్శించిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వినయ రెడ్డి





**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ పట్టణ కేంద్రంలోని సిగ్మా హాస్పిటల్ ను ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్ రెడ్డికి నిజామాబాద్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, సిగ్మా హాస్పిటల్ చైర్మన్ గడిల రాములు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సిగ్మా హాస్పిటల్ డైరెక్టర్ వెల్మల్ గోపి స్వాగతం పలికి పుష్ప గుచ్ఛం ఇచ్చి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని హాస్పిటల్ యాజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మారంపల్లి లిఫ్ట్ చైర్మన్ భోజ రెడ్డి, డొంకేశ్వర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూమేష్ రెడ్డి, ఆర్మూర్ పట్టణ కౌన్సిలర్లు రవి గౌడ్, లింబాద్రి గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రవీందర్ రెడ్డి, రాజు భాయ్, నటరాజ్ పాల్గొన్నారు.

## పోలీసుల త్యాగాలు మరువలేనివి



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** విధి నిర్వహణలో పోలీసుల ప్రాణ త్యాగాలు వెలకట్టలేనివని ఏడో బెటాలియన్ ఇన్చార్జి కమాండెంట్ సురేశ్ అన్నారు. డిచ్పల్లిలోని ఏడో బెటాలియన్లో సోమవారం పోలీసు సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ రక్షణకు జవాన్లు, ప్రజారక్షణకు పోలీసులు తమ జీవితాలను అంకితం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ శరత్ కుమార్, సత్యనారాయణ, మెడికల్ ఆఫీసర్ అనుపమ తదితరులు పాల్గొన్నారు.

### యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షులు

## బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు ఘనంగా సన్మానం



**ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ:**

తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రామ్మూర్తి గోపి ఆధ్వర్యంలో సోమవారం టీపీపీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, నుడా ఛైర్మన్ కేశవేణును ఘనంగా సన్మానించారు. వినాయక్ నగర్లోని బస్వాగార్డెన్లో పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామర్తి గోపి, యువజన కాంగ్రెస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు జక్కుల విగ్నేష్ యాదవ్ ( విక్కీ యాదవ్ ),యూత్ కాంగ్రెస్ నగర అధ్యక్షులు ప్రీతం,ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు వేణురాజ్ తదితరులు పాల్గొన్నారు.

### నుడా చైర్మన్ ను గజమాలతో సత్కరించిన..

## 35వ డివిజన్ ఇంచార్జ్ యువజన కాంగ్రెస్ నాయకులు







**ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ:**నిజామాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ గా సోమవారం రోజున పదవీ బాధ్యతలు చేపట్టిన నుడా చైర్మన్ కేశ వేణు ను నగర కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కంది కంటి నరేందర్ గౌడ్, నగర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బింగ్ శుభం ఆధ్వర్యంలో గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కందికంటి సుధీర్ గౌడ్,కందికంటి నవీన్ గౌడ్, బ్రింగిఅజయ్,రాజేష్, శ్రీను, గణేష్, టింకు, 35 వ డివిజన్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కోర్టులలో మౌలిక సదుపాయాలే ముఖ్యం

### - జ్యూడిషనల్ అధికారుల క్వార్టర్స్ నిర్మాణంకు శంకుస్థాపన...



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** లిన్యాయస్థానాలలో విధులు నిర్వహిస్తున్న న్యాయాధికాలకు ,న్యాయస్థానాలు మౌలిక వసతుల కల్పన ముఖ్యమని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు కాసోజు సురేందర్,లక్ష్మినారాయణ అలిశెట్టి,వినోద్ కుమార్ లు తెలిపారు.నిజామాబాద్, బోధన్ కోర్టు ప్రాంగణాలలో న్యాయాధికారుల కోసం నూతనంగా నిర్మించనున్న గృహ వసతి నిర్మాణాలకు వారు వర్చువల్ విధానంలో శంకుస్థాపన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తొలుత నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల స్వాగతోపన్యాసం చేసిన అనంతరం హైకోర్టు న్యాయమూర్ధులు న్యాయవాదులు, న్యాయ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా అడ్మిస్ట్రేషన్ జడ్జి జస్టిస్ కాసోజు సురేందర్ మాట్లాడుతూ నిజామాబాద్, బోధన్ కోర్టుల ప్రాంగణాలలో న్యాయాధికాలుకు అదే ప్రాంగణాలలో అందుబాటులో ఉండే విదంగా గృహ సముదాయాలకు శంకుస్థాపనకు శ్రీకారం చుట్టడం మౌలిక వసతుల కల్పనలో ఒకమెట్టుగా ఆయన అభివర్ణించారు. నిజామాబాద్ జిల్లా కోర్టు ప్రాంగణంలో లిఫ్ట్ ను పునర్నిర్మాణంకు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మీ నారాయణ అలిశెట్టి మాట్లాడుతూ కోర్టు సముదాయాలలోనే న్యాయాధికాలుకు క్వార్టర్స్ ఉండడం మూలంగా త్వరితగతిన వారు కోర్టు విధులకు చేరుకోగలరని అన్నారు. దీని వలన దూర భారం తగ్గి కోర్టు విధులలో న్యాయాధికాలు నిమగ్నం కాగలుగుతారని ఆయన పేర్కొన్నారు. కోర్టు సముదాయాలలో న్యాయాధికాలుక గృహ వసతి కల్పించడం వలన భద్రతపరమైన సమస్యలు ఉండవని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వినోద్ కుమార్ అన్నారు.పూరాతన క్వార్టర్స్ స్థానంలో నూతనమైనవి ఆధునిక పద్దతిలో నిర్మాణం చేయాలని ఆయన రోడ్డు భవనాల శాఖ అధికారులకు సూచించారు. నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ మాట్లాడుతూ దీర్ఘకాలంగా శిథిలావస్థకు చేరిన ఓల్డ్ క్వార్టర్స్ స్థానంలో నూతనమైన క్వార్టర్ నిర్మించుకోబోవడం శుభసూచకమని అన్నారు.లిఫ్ట్ లను మంజూరు చేసిన హైకోర్టు న్యాయమూర్ధులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఓల్డ్ విద్యాశాఖ కార్యాలయ స్థలాన్ని జిల్లాకోర్టు అవసరాలకు కేటాయించే విదంగా విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల మాట్లాడుతూ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న న్యాయాధికాలుకు సౌలభ్యకరంగా ఉండే విదంగా న్యాయాధికాల నూతన భవన నిర్మాణాలు ఉంటాయని ఆశించారు. కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జిలు కనక దుర్గ,శ్రీనివాస్ ,సీనియర్ సివిల్ జడ్జి శ్రీకాంత్ బాబు ,జూనియర్ సివిల్ జడ్జిలు కుష్బూ,గోపికృష్ణ,చైతన్య, బార ప్రధా కార్యదర్శి వసంథ్ రావు,ఉపాధ్యాక్షుడు రాజు,బార్ ప్రతినిధులు దీపక్ ,శ్రీకాంత్, సురేష్, కవిత ,పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజేశ్వర్ రెడ్డి,చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫఫెన్స్ కౌన్సిల్ రాజ్ కుమార్ సుబేధార్, సీనియర్ న్యాయవాదులు మధుసూదన్ రావు,ఆకుల రమేష్,ఆశా నారాయణ, మానిక్ రాజు రవిప్రసాద్ బాను తదితరులు పాల్గొన్నారు.



# జాప్యానికి తావులేకుండా కల్యాణలక్ష్మి, షాదీముబారక్ మంజూరీలు

## చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు

## రాజీవ్ గాంధీ ఆడిటోరియం ఆధునికీకరణకు రూ. 50 లక్షలు మంజూరు

**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:** నిజామాబాద్, అక్టోబర్ 21 : జాప్యానికి తావులేకుండా అర్హులైన లబ్దిదారులకు సకాలంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు మంజూరు చేయాలని జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర ఎక్సయిజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో సోమవారం కల్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకం కింద లబ్దిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా విచ్చేయగా, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, శాసన మండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్, టి.జీవన్ రెడ్డి, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తదితరులు పాల్గొని 513 మంది లబ్దిదారులకు ఒక్కొక్కరికి రూ. లక్షా 116 చొప్పున మొత్తం రూ.5.13 కోట్ల పైచిలుకు విలువ కలిగిన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, నిరుపేద కుటుంబాలకు బాసటగా నిలవాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం కింద ఆడబిడ్డల పెళ్ళికి ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. ఎలాంటి కాలయాపన జరగకుండా లబ్దిదారులు ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకున్న నెల రోజుల వ్యవధిలోనే అర్హులైన వారికి షాదిముబారక్, కల్యాణలక్ష్మి పథకం కింద చెక్కులు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఒకవేళ దరఖాస్తులు తిరస్కరిస్తే, అందుకు గల కారణాలను దరఖాస్తుదారుడికి తెలియజేయాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయకుండా వారికి సకాలంలో చెక్కులు



మంజూరయ్యేలా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని మంత్రి స్పష్టం చేశారు. దళారుల ప్రమేయం లేకుండా, పూర్తి పారదర్శకంగా శీఘ్రగతిన మంజూరీ ప్రక్రియ జరగాలని అన్నారు. నిజానికి గత ప్రభుత్వ బాధ్యతారాహిత్య పాలన కారణంగా ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ 8 లక్షల కోట్ల అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, ప్రతీ నెలా వడ్డీ రూపేణా రూ. 6 వేల కోట్లను ప్రభుత్వ ఖజానా నుండి చెల్లించాల్సి వస్తోందని మంత్రి జూపల్లి ఆక్షేపించారు. అయినప్పటికీ ఎనలేని ఆర్థికభారాన్ని సైతం భరిస్తూ తమ ప్రభుత్వం విద్య, వైద్యం, సంక్షేమాభివృద్ధి రంగాలకు పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తోందని వెల్లడించారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మహిళకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, రూ.500 లకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీని అమలు చేయడంతో పాటు రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 5 లక్షల నుండి 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగిందని గుర్తు చేశారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని, అవసరమైతే ఇతర శాఖల సహకారం తీసుకోవాలని అధికారులకు సూచించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకునేలా ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు విస్తృత కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. జిల్లాకు ఇంజనీరింగ్ కాలేజ్, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను మంజూరు చేయించేలా, 20, 21 ప్యాకేజీల పనులను పూర్తి చేయించేందుకు చొరవ చూపుతానని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు వేదికగా ఉన్న రాజీవ్ గాంధీ ఆడిటోరియం ఆధునికీకరణకు రూ. 50 లక్షలు మంజూరు చేస్తున్నట్లు మంత్రి జూపల్లి ప్రకటించారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ, 2007 వ







సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్ రెడ్డితో కలిసి తన ఆధ్వర్యంలో రాష్ట్రంలో తొలిసారిగా నిరుపేద కుటుంబాల ఆడబిడ్డల పెళ్లిళ్లకు చేయూతను అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని గుర్తు చేసుకున్నారు. ఈ తోడ్పాటు క్రమక్రమంగా పెరుగుతూ, ప్రస్తుతం షాదిముబారక్, కల్యాణలక్ష్మి కింద లక్షా 116 రూపాయల చొప్పున లబ్దిదారులకు తోడ్పాటును అందించడం జరుగుతోందన్నారు. భవిష్యత్తులో ఈ మొత్తాన్ని మరింతగా పెరిగే అవకాశాలు ఉన్నాయని, త్వరలోనే ప్రభుత్వం తీపి కబురు అందజేస్తుందని తెలిపారు. ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా







ప్రభుత్వం పాలన సాగిస్తోందని అన్నారు. జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో పయనింపజేసేందుకు పార్టీలకు అతీతంగా పని చేద్దామని పిలుపునిచ్చారు. అర్బన్ శాసన సభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ, నిర్లక్ష్యానికి గురైన నిజామాబాద్ నగర అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని మంత్రిని కోరారు. రాజకీయాలకు అతీతంగా నగర ప్రగతికి సమిష్టిగా కృషి చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ ఈరవత్రి, రాష్ట్ర సహకార సంఘాల చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మహిళపై అత్యచారం కేసులో ఐదుగురి అరెస్ట్.....

**ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైమ్:** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బస్ స్టాండ్ నుంచి ఆటోలో మహిళను తీసుకువేళ్లి డిచ్ పల్లి ప్రాంతంలో అత్యచారం చేసిన ఐదుగురిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్టు నిజామాబాద్ ఒకటవ టౌన్ ఎస్ హెచ్ రఘుపతి తెలిపారు. ఈ నెల 18న రాత్రి ఒక మహిళను డిచ్ పల్లి మండలం మిట్టపల్లి అంబేద్కర్ నగర్ కు చెందిన జైనుద్ధిన్ ఖురేషీ, ఘన్ పూర్ గ్రామంలోని ఇస్లాంపురకు చెందిన మోహసీన్ ఖురేషీ, మిట్టపల్లికి చెందిన మహ్మద్ సుల్తాన్, డిచ్ పల్లి నాగేపూర్ గేట్ ప్రాంతానికి చెందిన నగేష్ చీలంకర్, డిచ్ పల్లి మండలం నడిపల్లికి చెందిన షేక్ రఫీక్ లు ఆటోలో త సుకువేళ్లి అఘాయిత్యానికి పాల్పడ్డారు. బాధితురాలి పిర్యాదు మేరకు ఐదుగురిపై అత్యచారం, ఎస్ సీ ఎస్టీ అత్యాచారాల నిరోదక చట్టం క్రింద కేసులు నమోదు చేసి రిమాండ్ కు పంపినట్టు ఎస్ హెచ్ఐ తెలిపారు. వారి వద్దనుంచి ఆటో, బైక్ ను స్వాధినం చేసుకున్నారు.

## పేలుడు పదార్థాల కేసులో ఒకరికి మూడేళ్లు జైలు శిక్ష

**ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైమ్ :** పేలుడు పదార్థాల కేసులో ఒకరికి మూడేళ్ల జైలు శిక్ష విధిస్తూ నిజామాబాద్ జిల్లా సెషన్స్ జడ్జి శ్రీనివాస్ సోమవారం తీర్పు వెలువరించారు. కామారెడ్డి జిల్లా జంగంపల్లికి చెందిన గండికోట మల్లయ్య ట్రాక్టర్లో పేలుడు పదార్థాలు తరలిస్తూ భీమ్గల్ పోలీసులకు పట్టుబడ్డాడు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు సోమవారం నిందితుడిని కోర్టులో హాజరుపరిచారు. నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి పైవిధంగా తీర్పు ఇచ్చినట్లు సీఐ నవీన్ తెలిపారు.

## జీవో 29 రద్దు చేయాలి

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ







**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** జీవో 29 రద్దు చేయాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ అన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు సోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కెంపుల నాగరాజు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ జీవో 29 రద్దు చేయాలని, ఈ డబ్ల్యూ ఎస్ అవసరం లేదని, 42 రిజర్వేషన్ కల్పించాలని, సమగ్ర కులగణన వెంటనే పూర్తి చేయాలని, గ్రామ, మండల, జిల్లా స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు బీసీలను ఐక్యం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులకు పదవుల నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ పోతనకర్ లక్ష్మీనారాయణ, గౌరవాధ్యక్షులు బొబ్బిలి నరసయ్య, బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు నవాతే ప్రతాప్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనుగందుల మురళి, ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి రేవంత్, జిల్లా అధికార ప్రతినిధి అమంద్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## స్నేహ సొసైటీలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ మానసిక దివ్యాంగుల పాఠశాలలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సంక్షేమ అధికారిని రసూల్ బి మరియు మానసిక వైద్య నిపుణులు డాక్టర్ రవితేజ హాజరయ్యారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా సంక్షేమ అధికారిని రసూల్ బి మాట్లాడుతూ ప్రతి ఒక్క జీవికి భగవంతుడు ఒకేలా తెలివితేటలు ఆరోగ్యాన్ని అందిస్తారని తెలిపారు. ప్రతి జీవిలో సైతం మెదడు అనేది చాలా కీలకంగా పనిచేస్తుందని వారు తెలిపారు. శరీరంలో ఏ పని జరగాలన్న మెదడు ద్వారా నాడీ వ్యవస్థ ఆరోగ్య సంరక్షణ పనులు జరుగుతాయని తెలిపారు. అయితే కొన్ని సందర్భాల్లో తల్లి గర్భంలో శిశువు ఉన్నప్పుడు అనవసరమైన ఆహార పదార్థాలు అలాగే వారు ఉండే విధానం అలవాట్ల ప్రకారంగా పిల్లలపై ప్రభావం చూపుతుందని చెప్పారు. ఎప్పుడైతే తల్లి గర్భంలో వైద్యులు సూచించినట్టు జాగ్రత్తలు పాటించడంతో పాటు సరైన ఆహార పదార్థాలు తీసుకున్నప్పుడు ఎలాంటి రుగ్మతలు లేకుండా పిల్లలు జన్మిస్తారని వారు చెప్పారు. అలాగే అనుకోని సందర్భంలో శిశువులు మానసికంగా శారీరకంగా రుగ్మతలతో జన్మించినప్పటికీ వారిని చిన్నచూపు చూడడం వారి గురించి పట్టించుకోకపోవడం వారిలో తెలియని మానసిక ఒత్తిడికి గురవుతారని తల్లిదండ్రులు గ్రహించాలని సూచించారు మానసికంగా పిల్లలు సరిగ్గా లేనప్పటికీ వారిని నిరుత్సాహపరచకుండా వారిని ప్రోత్సహిస్తూ ముందుకు తీసుకెళ్లినప్పుడే వారు ఉన్నత శిఖరాలు అధిరోహించడం సాధ్యమవుతుందన్నారు. ప్రస్తుతం మన నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఉన్న స్నేహ సొసైటీ లో ఉన్న దివ్యాంగ, అంద పిల్లలు చదువుకొని ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగాల్లో సైతం నియామకమైన విషయం తెలిసిందే. ఇటీవల కాలంలో సైతం ఓ ప్రభుత్వ ఉపాధ్యాయునిగా స్నేహ సొసైటీలో పని





చేస్తూ ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగం పొందరని గుర్తు చేశారు. మానసిక దివ్యంగా విద్యార్థుల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న స్నేహ సొసైటీ ఉపాధ్యాయ బృందాన్ని వారు అభినందించారు. అలాగే మానసిక వైద్య నిపుణులు రవితేజ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలు మానసిక దివ్యంగులైనప్పటికీ మామూలుగా ఉన్నప్పటికీ కూడా వారి ప్రవర్తన గమనించి వారికి అనుకూలంగా వారిని ఏ విధంగా ప్రేమతో మార్చుకునే విధంగా వారికి తెలియకుండానే వారి విధానంలో వెళ్లి వారు చేస్తున్న తప్పును వారు తెలుసుకునేలా చేయడం ద్వారా మీ పిల్లల భవిష్యత్ బంగారు మాయంగా తీర్చిదిద్దడం సాధ్యమని వారు తెలిపారు. పిల్లల పట్ల నిర్లక్ష్యం వహిస్తే వారి భవిష్యత్తు అంధకారంగా మారడానికి కూడా తల్లిదండ్రుల కార్యక్రమం ఉంటుందని వారు చెప్పారు.. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా సంక్షేమ అధికారిని మరియు వైద్య నిపుణులను పలువురు భక్తులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ కార్యదర్శి ఎస్. సిద్దయ్య,దివ్యాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, సోషల్ వర్కర్ సంధ్య, స్నేహ సొసైటీ సిబ్బంది,మానసిక దివ్యంగా, అంద విద్యార్థులు పాల్గొన్నారు..